స్థాపితం : 1930 LONGEST LIVING NEWS PAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :40 6.10.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

☆ బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)

☆ ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్. ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# పత్రికలతో పేచీ పార్టీకే అనర్థం!

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఈనాడు అధిపతి రామోజీరావుల మధ్య ప్రారంభమైన సమరం ఏ పరిస్థితులకు దారితీస్తుందోనని హడలి చస్తున్నారు కాంగ్రెస్‌వాదులు. ఈనాడు పేరు చెప్తేనే మండి పడుతున్నాడు ముఖ్యమంత్రి. తనను అభిమానించే వారెవరూ ఆ పత్రిక చదవడానికి లేదని, ప్రకటనలివ్వడానికి లేదని ఆంక్ష పెడుతున్నాడు. తనను కలవడానికి వచ్చే ప్రతి ఎమ్మెల్యే దగ్గరా ఈ విషయం ప్రస్తావిస్తున్నారాయన. బొత్సా సత్యనారాయణ, జక్కంపూడి రామమోహనరావు వంటి మంత్రులు ఇప్పటికే ముఖ్యమంత్రి మెహర్బానీ కోసం ఈనాడు దిన పత్రికలను తగలబెట్టడం వంటి చర్యలు ప్రారంభించారు. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో చాలా చోట్ల ఈనాడు దహనకాండ జరిగిపోతున్నది.

ఈ అవకాశాన్ని వాడుకుని తమ పత్రికల అమ్మకాలు పెంచుకోవడానికి పోటీ దినపత్రికల సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. వార్త దినపత్రిక ఈ విషయంలో కొంత ముందడుగు వేస్తున్నది. వారి సిబ్బంది గ్రామాలకు వెళ్లి, ముఖ్యమంత్రి చెప్పాడు కాబట్టి ఈనాడు మాని, తమ పత్రికకు చందా కట్టమని అడుగుతున్నారట. ఈనాడుపై దాడి వార్తలను ప్రముఖంగా ప్రచురిస్తున్నది కూడా ఈ పత్రిక ఒక్కటే.

ఈ పరిస్థితి ఎమ్మెల్యేలకు, జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నేతలకు సంకటంగా వుంది. పత్రిక అంటే ఈనాడు మాత్రమే అనే అభిప్రాయం జనంలో వున్నప్పుడు, దానితో పేచీ పెట్టుకుంటే వచ్చే ఇబ్బందుల నుంచి తమను ఎవరు కాపాడుతారు అన్నది ప్రశ్న. దానిపై తాము దాడి జరిపితే, వారు తమపై తిరుగుదాడి జరపరన్న గ్యారంటీ ఏమిటి అన్నది భయం. ఈనాడుకు గ్రామ స్థాయి నుంచి విలేకరులున్నారు. ఏ కాంగ్రెస్ వాది ఏమి చేసేది వారికి పూర్తిగా తెలుసు. భూఆక్రమణలు, కాంట్రాక్టు దోపిడీలు, ఆఫీసులలో దాదాగిరి, ఇతరత్రా రాజకీయ పరమైన అవినీతి కార్యకలాపాలన్నీ విలేకరులకు కంఠోపాఠం.

రాష్ట్రంలో ముప్పాతిక భాగం మంది ఎమ్మెల్యేలు ఈనాడు విలేకరులకు నెల మామూళ్లు చెల్లిస్తున్నారు. స్వయంగా ఇవ్వడానికి స్తోమత లేని వారు స్థానిక బ్రాందీ షాపుల నుంచి, పోలీస్‌స్టేషన్ల నుంచి ఇప్పిస్తున్నారు. ఏ చిన్న సభ జరిగినా, కార్యక్రమం తలపెట్టినా ఈనాడుకు ప్రకటన ఇవ్వడం తప్పనిసరి. జిల్లా కేంద్రాలలో పనిచేసే ఈనాడు విలేకరులకు నెలనెలా యాభై వేల నుంచి లక్ష రూపాయల వరకు గిట్టుబాటౌతూ వుంటుందని వినికిడి. ఉన్నతాధికారులు కూడా ఆ పత్రిక విలేకరి అడిగిన ఏ పని అయినా క్షణాలలో చేసి పంపిస్తూ వుంటారు.

ఈ నేపథ్యంలో ఒక్కసారిగా ఆ పత్రికతో సంబంధాలు తెంపుకోవడం ఎట్లా సాధ్యం అన్నది కాంగ్రెస్‌వాదుల ప్రశ్న. ముఖ్యమంత్రికి, వారికి పేచీ పరిమితమైనంత కాలం ఇబ్బంది లేదు. ఈనాడు ఎంత వ్యతిరేకించి వార్తలు వ్రాసినా పులివెందులలో రాజశేఖరరెడ్డి గెలుపుకు ఇబ్బంది లేదు. అక్కడ ఓటర్లు వచ్చి ఓటు చేసే పరిస్థితి లేదు కాబట్టి, ఆయన లెక్క చేయడు; కానీ ఈనాడు కక్ష కడితే, తమ నియోజక వర్గాలలో రాజకీయంగా హతమై పోతామన్నది ఎమ్మెల్యేల భయం. తమ అవినీతిని, తప్పుడు పనులన్నిటినీ ఈనాడు పారబడితే, ఎన్నికల కోసమే కాదు, వీధిలోకి వెళ్లడానికి కూడా వీలుకాని పరిస్థితులు ఏర్పడుతాయని ఎమ్మెల్యేల ఆవేదన. ఈ గొడవలో తమను ఇరికించడం అంటే, తమ రాజకీయ భవితవ్యాన్ని కాలరాయడమే అని వీరి గోడు.

తరువాయి 6వ పేజీలో

# చేస్తే అసమ్మతి, చేయకుంటే అప్రతిష్ఠ

మంత్రివర్గ విస్తరణ విషయంలో ఒత్తిడి భరించడం ముఖ్యమంత్రి తరం కాని పరిస్థితి నెలకొంటున్నది. రెండున్నర సంవత్సరాల పాటు ఏదో ఒక కుంటిసాకు చూపి జాగు చేస్తూ వచ్చాడీ విషయంలో. విస్తరణ బూచి చూపించి, సహకార, మునిసిపల్, పంచాయతీ ఎన్నికలను దిగ్విజయంగా నడిపించాడు. గెలవకుంటే తమకు అవకాశం జారిపోతుందన్న భయంతో ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుని మరీ ఎన్నికలలో పోరాటం జరిపారు ఎమ్మెల్యేలు. అన్నీ అయిపోయిన తర్వాత దసరా అన్నాడు. దసరాకు అటు ఇటుగా విస్తరణ వుంటుందని ముఖ్యమంత్రి ఒకటికి రెండుసార్లు స్వయంగా ప్రకటనలు కూడా చేశాడు. కానీ చూస్తుండగానే దసరా వెళ్లిపోయింది తప్ప, మంత్రి పదవులు మాత్రం కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇప్పుడు తాజాగా కరీంనగర ఉప ఎన్నికను సాకుగా చూపుతున్నారు. దానికి, దీనికి ఏ రకంగానూ లంకె లేదు.

కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే ఎం. సత్యనారాయణరావు మంత్రిగా వున్నాడు. ఆ జిల్లా నుంచి ఆ అందలం ఆశిస్తున్న సీనియర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఉప ఎన్నికలో అభ్యర్థిగా నిలబెట్టబోతున్నారు. కరీంనగర్‌పై ఇతరత్రా కాంగ్రెస్ నేతలెవరికీ పట్టులేదు; పరిచయాలూ లేవు. ప్రత్యేక తెలంగాణా అనే ఒకే ఒక నినాదంతో జరగబోతున్న ఎన్నిక అది. తెలంగాణా కావాలా, వద్దా అనే రెండు ప్రశ్నలకు ప్రజలు సమాధానాలు ఇస్తారే తప్ప, ఇతరత్రా రాజకీయ ప్రస్తావనలు వుండవు. మంత్రి పదవులు రానివారు అలిగి, అసంతృప్తికి లోనై అక్కడకు వెళ్లి చేయగలిగిన నష్టం ఏదీ లేదు. ఇవన్నీ తెలిసి కూడా విస్తరణ వాయిదాకు ఆ సాకు చూపుతున్నాడు ముఖ్యమంత్రి.

పోనీ ఉప ఎన్నిక ఒకటి రెండు నెలలలోపల జరుగుతుందా అంటే, అదీ వీలయ్యేట్లు లేదు. కెసిఆర్ రాజీనామా తర్వాత రెండు పర్యాయాలు దేశంలో ఇతర చోట్ల ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చింది కేంద్ర ఎన్నికల కమిషన్. అక్టోబరు చివరలో మధ్యప్రదేశ్ ఉప ఎన్నికలు జరపబోతున్నారు. నవంబరు 6తేది బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో మూడు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వెంటనే ఎన్నికలు జరిపే వుద్దేశం వుంటే, ఈ రెండు తేదీలలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకుని వుండేవారు. రెండింటిలోను కరీంనగర్, బొబ్బిలి మినహాయించారంటే, ఏదో ప్రత్యేక కారణం వుండి వుండాలి. లేదా ఫిబ్రవరిలో జరపబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిపి జరపాలని నిర్ణయించి వుండాలి.

ఫిబ్రవరి వరకు విస్తరణ వాయిదా వేయడం అంటే, ఆ తర్వాత మరొక మూడు నాలుగు నెలలు వీలుకాని పరిస్థితులున్నాయి. ఎన్నికలో ఖర్మ కాలి ఓటమి సిద్ధిస్తే, ఆ షాక్ నుంచి కోలుకోవడానికి చాలా కాలం పడుతుంది. గెలిచినా, అప్పటికే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మొదలై వుంటాయి కాబట్టి, అవి ముగిసే వరకు, అంటే ఏప్రిల్ మొదటి వారం వరకు వేచి వుండవలసిందే. అన్ని నెలలు మంత్రిత్వాలకు ఎదురు చూసే ఓపిక ఏ సీనియర్ ఎమ్మెల్యేకు కూడా లేదు.

దసరా గడువు తీరినప్పటి నుంచి వీరిలో అసహనం పెరిగి పోతున్నది. పూర్తిగా బయటపడి వ్యాఖ్యానించక పోయినప్పటికీ, సిఎల్పీ ఆఫీస్ వంటి చోట్ల వెటకారపు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. మంత్రి వర్గాన్ని విస్తరించడానికి ముఖ్యమంత్రి భయపడి పోతున్నాడన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపిస్తున్నది. ఈ ప్రచారం తనకు అంత క్షేమకరం కాదన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం.

విస్తరణ జరగక పోవడానికి ప్రధాన కారణం అసమ్మతి భయం. ఒకరికి ఇస్తే కనీసం ఐదుగురు అలిగి ఆగం చేస్తారన్న

తరువాయి 6వ పేజీలో

## సిఎంతో సంఘీ రాజీ

వార్త అధిపతి గిరిష్ సంఘీకి, ముఖ్యమంత్రికి రాజీ కుదిరినట్లు కన్పిస్తున్నది. ఆరేడు నెలలుగా వీరిద్దరి మధ్య మాటలు లేవు. రాజ్యసభ సభ్యత్వంతో సహా, తన దగ్గర అడ్డమైన పనులన్నీ చేయించుకుని, కోట్లలో లాభపడిన గిరిష్ సంఘీ అకారణంగా తనను నిందిస్తూ వార్తలు వ్రాస్తున్నాడన్న కోపంతో వుండినాడు ముఖ్యమంత్రి. ఆయన పదవిలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరం వరకు గిరిష్ సంఘీ కాపురం ముఖ్యమంత్రి పేషీలోనే. పొద్దున నుంచి రాత్రి వరకు అక్కడే బిచానా వేసి, అధికారులను బెదరించి, భయపెట్టి తన పనులన్నీ చేయించుకునేవాడు. ఎన్నో భూఆక్రమణలు సక్రమం చేసుకున్నాడు. తన పత్రికకు కోట్లాది రూపాయల ప్రకటనలు సంపాదించుకున్నాడు. అయితే ఐటి పార్కుల నిర్మాణానికి ఒక్కొక్కరికి 250 ఎకరాల లెక్కన పంచిపెట్టే సమయంలో గిరిష్ సంఘీ కూడా దోసిలి పట్టాడట, తనకూ ఇమ్మని. కానీ అవంతా వందల కోట్ల రూపాయల బేరాలు కావడంతో ఆయనకు కాదు పొమ్మన్నాడు. అప్పటి నుంచి అలిగిన గిరిష్ సంఘీ తన పత్రికలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు వ్రాయడం మొదలుపెట్టాడు. కెవిపి రామచంద్రరావు, షబ్బీర్ ఆలి వంటివారు ఆయన్ను పిలిపించి ఇదేమి పద్ధతి అన్నా విన్పించుకోలేదు. దానితో ముఖ్యమంత్రి, గిరిష్ సంఘీని తన పేషీలోకి కూడా రానివ్వవద్దని ఆజ్ఞాపించాడట. తాను వ్యతిరేక వార్తలు వ్రాస్తే భయపడి, తనకు మరింత దోచి పెడతారనుకున్న ముఖ్యమంత్రి, గుమ్మం కూడా తొక్కనివ్వకుండా చేయడంతో బిత్తరపోయిన గిరిష్ సంఘీ ఆ తర్వాత ఆయనతో రాజీ పడడానికి పడరాని పాట్లు పడ్డాడు. గ్రాండ్ కాకతీయ హోటల్‌లో ఒక రోజు

తరువాయి 6వ పేజీలో

# నీచులు

5వ పేజీ కొరవ

వంతు కృషి చేస్తానని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి చెప్పారు. 1తేది గూడూరులో ఏర్పాటు చేసిన తపాలా ఉద్యోగుల 25వ సంయుక్త వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తపాలా ఉద్యోగులంటే ప్రజలకు ఆత్మీయులు. ఈ వుద్యోగులు ఎదుర్కొంటున్న పెన్షన్, ఇతర సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వుద్యోగుల సంఘం నాయకుడు ప్రభాకర్‌రావు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

రామచంద్రను దుత్తలూరు మండలం స్వతంత్ర ఎంపిటీసీగా మంచి మెజారిటీతో గెల్పించుకొని మండలాధ్యక్ష పదవి రిజర్వేషన్ కేటగిరిలో వున్న ఈ మండల పరిషత్ ఉపాధ్యక్షుణ్ని చేయాలని తలపోసినా అదృష్టం కలిసిరాక అదీ వెనక్కి పోయింది. అయినా ఆయన రాజకీయ వారసుడు ఈయనే అన్నది నియోజక వర్గ రాజకీయ పరిశీలకుల నిశ్చితాభిప్రాయం. మరి కొత్త రాజకీయ వారసులు రాజకీయ సవాళ్ల మరి సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

అధికారులతో మాట్లాడే స్వాతంత్ర్యం వుంది కాబట్టి, అక్కడ వరకు వెళ్లాడు; తిట్టాడు. కానీ నెల్లూరులోని నాలుగున్నర లక్షల మంది పౌరులు కార్పొరేషన్ అధికారులను ఎంత శాపనార్థాలు పెడుతున్నారో వినగలిగితే, ఈ అధికారులు ఆత్మహత్య చేసుకోవలసి వుంటుంది. అంత నీచమైన, హీనమైన గుర్తింపు వుంది వారికి జనంలో. జనానికే అవకాశం ఇస్తే – సందాని వలె తిట్లతో సరిపెట్టరు; చెప్పులతో కొట్టి, ముఖాన ఉమ్మేస్తారు. అదీ కార్పొరేషన్ ఉద్యోగులకు సమాజంలో వున్న పరపతి. తమ దుస్థితికి సిగ్గుపడి, తల దించుకోవలసిన వారు తామేదో పరువుగా బ్రతికే వారమన్నట్లుగా వీధుల్లో చేరి ధర్నాలు, ప్రదర్శనలు చేయడం సిగ్గు చేటు.

ఇంత ఆగం జరిగిన తర్వాత కూడా ఒక్క అధికారి కూడా ఆ స్థలం వద్దకు వెళ్లి, అక్రమ నిర్మాణాలు కూలగొట్టే ప్రయత్నం చేయడం లేదు. పైపెచ్చు సందాని బాష అరెస్ట్ పేరుతో అలజడి నడిపి, ఆక్రమణ విషయాన్ని తెరమరుగు చేయడానికి కాంగ్రెస్ కార్పొరేటర్లందరూ ప్రయత్నిస్తున్నారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ కార్పొరేటర్ చాట్ల నరసింహారావుకు ఈ బాధ్యత అప్ప చెప్పినట్లున్నాడు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. చాట్ల నరసింహారావుకు కార్పొరేషన్ రాజకీయాలలో కొంత గౌరవం, విలువ వున్నాయి. ఇటువంటి అపభ్రంశపు పనులు తన భుజానికెత్తుకుని, తాను భ్రష్టు పట్టి పోతున్నాడు నరసింహారావు. వ్యసనాలు తీర్చుకోవడానికి, బలహీనతలకు లోబడి నేతలు చేసే దుష్ట కార్యాలు సమర్థించను తమ వ్యక్తిగత గౌరవ మర్యాదలను పణంగా పెట్టే స్థాయికి నరసింహారావు వంటి వారు కూడా దిగజారి పోవడం దురదృష్టకరం. అమ్మా మేయరమ్మా ఎంత సుందరంగా వుంది తల్లీ మీ కార్పొరేషన్ పాలన?



నెల్లూరు రాజరాజేశ్వరమ్మ నగరోత్సవం

## ఉదయగిరి రాజకీయాల్లోకి కొత్తతరం

ఇటీవలి పరిణామాలను పరిశీలించే రాజకీయవాదులకెవరికైనా ఉదయగిరి నియోజక వర్గం రాజకీయాల్లోకి కొత్తతరం ప్రత్యక్షంగా రంగప్రవేశం చేసే సంకేతాలు స్పష్టంగా కన్పిస్తున్న దాఖలాలున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలుగా వున్న కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో ఈ ధోరణులు మరింత జోరుగా వున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించి డిసిసి సభ్యుడిగా ఎదిగినా మేకపాటి మేనమామల చాటు అల్లుడిగానే ఇన్నాళ్లు ఒదిగి వుండిన బిజివేముల రవీంద్రారెడ్డి వారి ఆశీస్సులతోనే ఇటీవల కాలంలో నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి తనదైన ప్రణాళికలతో చూపిస్తున్న చొరవ పరిశీలకుల దృష్టిని దాటిపోవడం లేదు. అయితే తెర వెనుక నడుస్తున్న ఈ తతంగం ఉదయగిరిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం సందర్భంగా అందరికీ వెల్లడించినట్లయింది. పిసిసి సభ్యుడిగా రవీంద్రారెడ్డి వున్నాడన్న సంగతి ఈ నియోజక వర్గ ప్రజలకు వివిధ కారణాల వల్ల అంతగా తెలియదనటం వాస్తవం. అయితే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అల్లుడిగానైనా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రకటించిన ప్రణాళిక ఉదయగిరి కాంగ్రెస్‌కి పట్టిన రోగానికి ఆయన ద్వారా టానిక్ లాంటి రోగ నివారిణిలా పనిచేస్తుందని కార్యకర్తలు లోలోన సంబర పడ్డారు. సింపుల్‌గా వున్న ఈ ప్రణాళిక ఏమిటంటే ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఉత్సాహవంతులైన నాయకులతో గ్రామ కమిటీలు వేసి వారిలో ఒక్కొక్క సభ్యుడిని మండల కమిటీల్లో నియమింపజేసి ప్రతినెలా క్రింది స్థాయి కార్యకర్తల సమస్యలు పైమండల కేంద్రాల్లో సమీక్ష జరిపి పరిష్కారం కనుగొనడం ఇందులో ప్రధానోద్దేశం. ఇప్పటి వరకు క్రింది స్థాయి నేతల సలహాలతో తలనొప్పులు పడుతున్న ఎమ్మెల్యే ఏకకాలంలో ప్రజలకు దగ్గరవటం, వారి సమస్యలను మధ్యవర్తులు లేకుండా నేరుగా పరిష్కరించటం లాంటి పలు రకాల అనుకూలతలు ఈ కొత్త కార్యక్రమం వల్ల సంక్రమించగలవని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఇక తెలుగుదేశం పార్టీకి సంబంధించి మాజీ ఎమ్మెల్యేలు మాదాల జానకిరాం, కంభం విజయరామిరెడ్డిలు నేతృత్వం వహిస్తున్నారు. తమ వారసులుగా విజయరామిరెడ్డి ఎవరినీ ప్రోత్సహించిన దాఖలాలు లేవు. అయితే జానకిరాం 15 ఏళ్ల క్రితం ఎమ్మెల్యేగా వున్నప్పుడే తన సోదరుని కుమారుడైన మాదాల రామచంద్రను వెలుగులోకి తెచ్చి ఆయన అధ్యక్షుడిగా రైతుసేన ఏర్పాటు చేశారు. అయితే కాలాంతరాలలో అది కనుమరుగైంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో

## తిడితే తప్పేమిటి

2వ పేజీ కొరవ

నెరవేర్చడం నేర్చుకోవాలి. ఇటువంటి ఆక్రమణలు, అక్రమాలు తమ చేతుల మీదుగా జరిపించడం మానుకోవాలి. తలక్రిందులు తపస్సు చేసినా వారా పని చేయలేరు. సందాని ప్రజా ప్రతినిధి కాబట్టి, నేరుగా



# ఎగతాళి పాలైన ఎల్లసిరి

జిల్లా పరిషత్ ఎన్నికల నాటి నుంచి రాపూరు మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి పరిస్థితి నగుబాట్ల పర్వంగా వుంది. సైదాపురం జడ్పీటీసి అభ్యర్థిని ఉపసంహరింప చేసి, కాంగ్రెస్ అభ్యర్థి కాకాణి గోవర్ధనరెడ్డిని ఏకగ్రీవం చేయడంలో ఆయన లాలూచీ వ్యవహారం వుందని తేలడంతో, ఇటు ప్రజలలో, అటు పార్టీలో కూడా నవ్వుల పాలౌతున్నాడాయన. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో నియోజక వర్గాలకు పార్టీ ఇన్‌ఛార్జీల నియామకానికి సంబంధించిన చర్చ జరిగింది. జిల్లా నేతలందరినీ పిలిచి, పార్టీ పునరుజ్జీవానికి చర్చ జరిపాడు చంద్రబాబు నాయుడు. రాపూరు విషయం వచ్చేసరికి ఇన్‌ఛార్జిగా ఎల్లసిరిని పెట్టాలని ఎవరో ప్రతిపాదించారట. ఎందుకు, రేపు ఎమ్మెల్యే ఎన్నికలలో కూడా సైదాపురం వలె చేయడానికా అని చటుక్కున వ్యాఖ్యానించాడట చంద్రబాబు. పది మందిలో అంత తలవంపుల మాట తినవలసి వచ్చినందుకు పాపం ఎల్లసిరి ముఖం సిగ్గుతో కమిలిపోయింది.

పదిహేనేళ్లుగా రాపూరులో తెలుగుదేశం పార్టీ అంటే ఎల్లసిరిగానే నడుస్తున్నది. మరొకరు అక్కడ వేలు పెట్టే ప్రసక్తి లేదు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ నియోజక వర్గానికి ఇతరులెవరినైనా ఇన్‌ఛార్జిగా సూచించమని, జిల్లా నేతలను కోరాడట చంద్రబాబు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆర్థికంగా, రాజకీయంగా కూడా బాగా బలపడి వున్నాడు కాబట్టి, ఎల్లసిరిని పెడితే రేపటి ఎన్నికలలో కూడా లాలూచీ నడిచే ప్రమాదం వుందని; ఆయన స్థానంలో మరొకరి పేరు చెప్పమని అడిగాడట. ఒక రాజకీయవాదికి ఇంతకంటే నగుబాటు మరొకటి వుండదు. చిన్న తప్పుకు పెద్ద శిక్ష అనుభవిస్తున్నాడు పాపం ఎల్లసిరి.

**జమీన్‌రైతు**
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354



నెల్లూరు ఎసి స్టేడియంలో జరిగిన క్రైస్తవ మత ప్రచార సభలో భక్తులకు క్రీస్తు సూక్తులు వినిపిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. కుమార్తె షర్మిలారెడ్డి, అల్లుడు అనిల్ కుమార్!

## కావలి ఇంజనీరు తిరుగుబాటు

కావలి కాంగ్రెస్‌వాదుల మీద ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఒక డిఇ స్థాయి అధికారి తిరుగుబాటు చేసినట్లు తెలుస్తున్నది. కావలి నియోజక వర్గంలో ఇటీవల కొంతకాలంగా ముగ్గురు నేతల బృందం అధికారులను శాసిస్తున్నది. ఎమ్మెల్యే పార్వతమ్మ గారి అమాయకత్వాన్ని ఆధారంగా చేసుకుని, కాంట్రాక్టులు, టెండర్లలో వీరు పెత్తనం చలాయిస్తున్నారు. కమీషన్ల పంట పండించుకొంటున్నారు. అది చాలక అన్ని ఇంజనీరింగ్ విభాగాలు, రాబడి అధికంగా వుండే శాఖలకు వెళ్లి, మీరు బదలీ బెడద లేకుండా వుండాలంటే మాకు శాంతి చేయాలి అని హితోక్తులు పలుకుతున్నారట. ఆయా అధికారులను పిలిపించి నెల మామూళ్లు నిర్ణయిస్తున్నారట. ఈ బెడద తట్టుకోలేని ఒక అధికారి వారి మీద తిరగబడినట్లు తెలుస్తున్నది. బదలీ వస్తే వెళ్లిపోతా, లేకుంటే నేరుగా ఎమ్మెల్యే వద్దకు వెళ్లి ప్రాధేయపడతా, మీకు నెల నెలా శాంతి చేయడం నా వల్ల కాదు అని నిర్మొగమాటంగా చెప్పేశాడట. తమ హుకుం పాటించని ఆ అధికారిని కావలి నుంచి పంపించి వేయడానికి ఆ నాయక త్రయం ఇప్పుడు హైదరాబాద్ స్థాయిలో తంటాలు పడుతున్నది.

కాంగ్రెస్ పాలనలో అధికారులు ఎటువంటి దురవస్థకు లోనౌతున్నారో అర్థం చేసుకోవడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. రాజకీయవాదులు, అధికారులను నెల మామూళ్లు అడగడమనే దుష్ట సాంప్రదాయం గతంలో ఎప్పుడూ వినలేదు; కనలేదు. అవినీతికి ఇంతగా హద్దులు చెరిగిపోతున్నా ఎమ్మెల్యేలు, మంత్రులు చూస్తూ ఊరుకోవడం అంటే, కాంగ్రెస్ పార్టీకి శాశ్వతంగా సమాధి కట్టడంతో సమానం. ఇటువంటి దుశ్చర్యలను ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఆ నిజం ఎన్నికలలో కానీ అర్థం కాదు.

### కడప రౌడీల కేసు

# ఐపిఎస్‌లూ సిగ్గొదిలేశారా?

శ్రీనివాస అగ్రహారంలో మాజీ కౌన్సిలర్ కిన్నెర కృష్ణమూర్తి ఇంటిని కడప రౌడీలు కూల్చి వేసిన సంఘటనలో పోలీసు ఇంతవరకు అణుమాత్రం కదలిక చూపలేదు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారందరూ నిక్షేపంగా నగరంలోనే తిరుగుతున్నారు. పోలీసు మాత్రం తాము వెతుకుతున్నట్లు, వారు కన్పడకుండా తప్పించుకు పారిపోయినట్లు నాటకం ఆడుతున్నది.

ఇంతకంటే సిగ్గుమాలినతనం, ఇంతకంటే దగుల్బాజీతనం వేరొకటి వుండదు. ఈ దుర్ఘటన జనంలో పోలీసు శాఖ పట్లనే అసహ్యం పుట్టిస్తున్నది. రోత కల్గిస్తున్నది. పోలీసు అధికారులను ఛీకొట్టని వాడు లేడు. ప్రజలు తమను ఈసడిస్తున్నారన్న నిజం ప్రతి పోలీసు అధికారికీ తెలుసు. కానీ తిన్న లంచాలు, చేసిన దుర్మార్గాలు వారిలో మానాభిమానాలు హరించి వేస్తున్నాయి. ఎస్పీ సూర్యనారాయణ రావు కూడా ఏమీ చేయలేక, చేవచచ్చిన వాడి వలె పడి వున్నాడు. నిజానికి ఈ దుర్మార్గంతో ఆయనకు ప్రత్యక్ష ప్రమేయం లేదు. ఆ రౌడీలు ఆయన్ను లెక్కలోకి తీసుకోలేదు. డిఎస్పీ, బాలాజీనగర్ సిఐల స్థాయిలోనే లాలూచీ వ్యవహారం నడిచిందట. కాని, అన్నీ తెలిసి కూడా ఎస్పీ నిస్సహాయుడై పోయాడు. ఎమ్మెల్యే నుంచి వచ్చే రాజకీయ పరమైన ఒత్తిడికి నిస్సిగ్గుగా తల వంచక తప్పడం లేదాయనకు. ఈ చేతకానితనం మొత్తం పోలీసు శాఖ పరువునే నష్ట పరుస్తున్నదని; ప్రజలలో తమ శాఖ పట్ల అసహ్యం పుట్టిస్తున్నదని క్రింది స్థాయి వుద్యోగులు వాపోతున్నారు. పై అధికారుల లంచాల కక్కుర్తికి తాము జనం నుంచి ఛీత్కారాలు వినవలసి వస్తున్నదని ఆవేదన చెందుతున్నారు.

మరీ కంపరం పుట్టిస్తున్న విషయం – రౌడీలతో చేతులు కలిపి, వారి దౌర్జన్యాన్ని దగ్గరుండి నడిపించిన బాలాజీ నగర్ సబిన్స్‌పెక్టర్‌ను గుంటూరు ఐజి గారు త్రీటౌన్ ఎస్ఐగా బదలీ చేసి సత్కరించారు. రౌడీల నుంచి దండిన లంచాల సొమ్మును నజరానాగా సమర్పించి ఈ ప్రమోషన్ సాధించినట్లున్నాడా ఎస్.ఐ.

ఏ దొంగతనం వంటిదో అయితే పోలీసుకు చేతకాలేదు అని సరిపెట్టుకోవచ్చు. కానీ ఇది దుర్మార్గం. పూర్తిగా పోలీసు సహకారంతో నడిచిన ఘోరం. పోలీసులు, రౌడీలు కుమ్మక్కు అయ్యి ఈ రోజు ఇల్లు కూలగొట్టారు; దోపిడీ చేశారు. ఇదే మాదిరి లంచాలు తినిపిస్తే ఇదే డిఎస్పీ ఇదే సిఐలు రేపు మరొక హంతకుల ముఠాతో చేతులు కలిపి హత్యలు చేయరని గ్యారంటీ ఏమి వుంది? ఇళ్లలోకి చొరబడి అమాయక ప్రజల మానాలు తస్కరించరని నమ్మకం ఏమి వుంది? పోలీస్ స్టేషన్లను రౌడీలకు అప్పచెప్పి, రాజకీయ నేతల ఇళ్ల దగ్గర కావలి కుక్కల వలె పడి వుండరని ఎట్లా అనుకోవాలి? ఒకసారి లంచాలకు లోబడి దోపిడీలు చేసిన వారు, దగ్గరుండి చేయించిన వారు రేపటి నుంచి ఎంతకైనా తెగిస్తారు కదా?

ఈ దుర్మార్గం తమ శాఖ విశ్వసనీయతనే దెబ్బతీస్తున్నదని తెలిసినా, తాము జనం దృష్టిలో బందిపోట్ల వలె కన్పిస్తున్నామని అర్థమౌతున్నా ఎస్పీ కానీ, ఆ పై అధికారులు కాని, చలించక పోవడం మరీ నిరసించవలసిన నేరం. ఈ ఉన్నతాధికారులకు చీము నెత్తురు వుంటే, తాము వేసుకున్న ఖాకీ దుస్తుల పట్ల కనీసపాటి గౌరవం వుంటే, ఐపిఎస్ చదివేటప్పుడు చేసిన ప్రమాణాలు కొద్దిగానైనా జ్ఞాపకం వుంటే, ఈ ఘోరానికి పాల్పడిన రౌడీలనే కాదు, వారితో చేతులు కలిపిన పోలీసు అధికారులను కూడా ఈ పాటికి కటకటాల వెనక్కు నెట్టి వుండేవారు. కానీ కనీసం ఆ రౌడీలపై చర్య తీసుకోవడానికి కూడా సాహసించలేక పోవడమే కాదు, రాబడి అధికంగా వుండే స్టేషన్లకు బదలీ చేసి సత్కరించారంటే, వారెంత వెన్నెముక లేని వారో అర్థమై పోతున్నది. ఛీ... ఛీ, ఎందుకు మీ ఐపిఎస్ చదువులు? మీకంటే రౌడీలే నయం; వారితో ఎట్లా మెలగాలో ప్రజలకు ముందుగానే తెలిసిపోతుంది.

**టిక్కెట్ బుకింగ్ ప్రారంభం**
**S.M.L. ట్రావెల్ ఏజన్సీ**
P.T.G. పెట్రోల్ బంకు ఎదురుగా, మినిబైపాసురోడ్డు, నెల్లూరు.
ఫోన్స్ : 93468 24206, 93962 92049, 93468 24199.
0861 - 3204445
నెల్లూరు తూర్పు ప్రాంతవాసుల సౌకర్యార్థం
**KESINENI, MODEL, S.V.R. బస్ సర్వీసులు**
అన్ని ప్రముఖ నగరాలకు శ్రీనివాస అగ్రహారం నుంచే
బుకింగ్ తోపాటు బయలుదేరు సౌకర్యం కల్పిస్తున్నాము.
**ఫోను ద్వారా టిక్కెట్ బుకింగ్ సౌకర్యం కలదు.**

**టిక్కెట్ బుకింగ్ ప్రారంభం**
**P.T.G. ట్రావెల్ ఏజన్సీ**
P.T.G. పెట్రోల్ బంకు వద్ద, మినిబైపాసురోడ్డు, నెల్లూరు.
ఫోన్స్ : 93468 24206, 93962 92049, 93468 24199
0861 - 3204445
A.C. నగర్, బాలాజీనగర్, NTR నగర్, ఆదిత్యనగర్, రామమూర్తినగర్,
వెంకట్రామపురం, బృందావనం, పొగతోట, హరనాథపురం,
రామలింగాపురం ప్రజల సౌకర్యార్థం
**KAVERI, KAMAKSHI వోల్వో & హైటెక్ బస్సు సర్వీసులు**
హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై, షిర్డి, విజయవాడ, విశాఖపట్నం
మొదలగు ప్రముఖ నగరాలకు మినిబైపాసు రోడ్డు నుండే బుకింగ్‌తో పాటు
బయలుదేరు సౌకర్యం కల్పిస్తున్నాము.
**ఫోను ద్వారా టిక్కెట్ బుకింగ్ సౌకర్యం కలదు.**